# మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేయండి

**❖ నూతన చైర్మన్ బల్లా పల్లవికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**❖ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించిన బల్లా పల్లవి**

**❖ పల్లవిని కూడా సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేయాలని నూతన చైర్ పర్సన్ బల్లా పల్లవికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ గా నియమితులైన బల్లా పల్లవి, ఆమె భర్త బల్లా సురేష్ అర్బన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పల్లవిని శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. తనకు ఈ అవకాశం వచ్చేలా చేసినందుకు బల్ల పల్లవి ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ అన్నది రైతులకు సేవ చేసే ఒక అదృష్టమని ఇలాంటి అవకాశం కొందరికి మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు పంట ఉత్పత్తులను అమ్ముకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సరిపుటి రమణ, మణికంఠ బాబు, నారాయణస్వామి యాదవ్, లక్ష్మీనాయుడమ్మ, పులభాష తదితరులు పాల్గొన్నారు.